క్లుప్తంగా

భూమి పూజ

కాటారం: మండలంలోని ఒడిపిలవంచలో నిర్మించనున్న హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ కోడి రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేశారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరివెద్ది మాధవి, వావిళ్ల దుర్గయ్య, వేముల రాధాకృష్ణ, వడ్లకొండ రమ, ఏఎన్ఎం శ్యామల, ఏఈఈ నితిన్, గ్రామపెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కల్చరల్ పోటీలు

భూపాలపల్లి అర్బన్: ఏరియా వర్క్ పీపుల్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి కల్చరల్ పోటీలను నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని కృష్ణకాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ కల్చరల్ పోటీలను ఏరియా డిప్యూటీ పర్సనల్ మేనేజర్, క్రీడాకార్యదర్శి గుండు రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్క కళాకారుడు తన ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయిలకు ఎదగాలని, సింగరేణి పేరును కోల్ ఇండియాలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, క్రీడాకారులు రాజు, శ్రీనివాస్, ఉత్తమ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

నియామకం

మంగపేట: మండలంలోని 10 మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కూడిన మండల సలహా కమిటీని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిటీ కన్వీనర్‌గా తిమ్మంపేటకు చెందిన పూజారి సురేందర్, కమలాపురానికి చెందిన పున్నారావును కోకన్వీనర్‌గా కమిటీ సభ్యులుగా పార్టీ సినియర్ నాయకులు దామెర సారయ్య, తుమ్మల ముఖర్జీ, వెంగళ బుచ్చిరెడ్డి, పూజారి సమ్మయ్య, నాగిరెడ్డి, రాజారత్నం, సత్యనారాయణ, బాబూరావును నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

ప్రధాని నిర్ణయంపై ప్రజల హర్షం

మంగపేట: ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికృష్ణ అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన ఆదివారం మాట్లాడారు. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మోదీ మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంగా సమ్మక్క–సారలమ్మ తల్లుల పేరుతో రూ.900 కోట్లతో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణాలోని గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

బీజేపీలో చేరిక

కన్నాయిగూడెం: మండలంలోని ఏటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం బీజేపీలో చేరారు. గ్రామానికి చెందిన ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 40 మంది కార్యకర్తలు రాష్ట్ర గిరిజన మోర్చా తాటి కృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు నేత, జిల్లా ఉపాధ్యక్షురాలు దుర్గం సమ్మక్క, రఘు, కోరుకొప్పుల దీపక్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నిలదీయండి

మంగపేట: జిల్లా వ్యాప్తంగా దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలను ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన దళారులను ప్రజల మధ్యలో నిలదీయాలని ఏటూరునాగారం బ్లాక్ మాజీ ఆత్మ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటలో పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు అర్హులైన సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా, మండల అధికారులు సర్వే చేస్తున్నారని ఏగ్రామంలో అవినితి అక్రమాలు జరిగినట్లు తెలిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

టేకుమట్ల(రేగొండ): పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని బీజేపీ మండల అధ్యక్షుడె దాసరి తిరుపతిరెడ్డి అన్నారు. గాంధీ జయంతీ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆదివారం రేగొండ మండల కేంద్రంలో ఉదయం బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి శ్రీపట్టాభిరామచంద్రస్వామి దేవాలయంలో బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశ వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ నిర్వహించాలని ఇచ్చిన సందేశం ప్రతీ ఒక్కరిలో సేవాభావం పెంపొందించే విధంగా ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ భారత్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిశీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లింగంపెల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాంతాల సరోత్తంరెడ్డి, గన్‌రెడ్డి లింగారెడ్డి, మెతుకుపెల్లి బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పెండ్యాల రాజు, తూర్పాటి మల్లేష్, పున్నం రఘు, కొడగాని రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ అందరి బాధ్యత

చిట్యాల: స్వచ్ఛ భారత్ అందరి బాధ్యత అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉండవచ్చని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఈ సందర్భంగా అక్టోబర్ 1 ఆదివారం దేశవ్యాప్త క్లీన్లీనెస్ డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, సర్పంచ్ పూర్ణచందర్‌రావు, నాయకులు పిట్ట సురేష్, స్వామీ, రవీందర్, పాఠశాల టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: పిచ్చి మొక్కలను తొలగిస్తున్న నాయకులు, విద్యార్థులు

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి పాఠశాలలో ఎస్‌సీసీ అధికారి రాజయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎల్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ఎన్‌సీసీ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొట్లపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అదే విధంగా పాఠశాలలో ఉన్న చెత్తాచెదారం ముళ్ల పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యాస్మిన్ ఎఎన్‌ఎమ్ సులోచన, యువకులు సుశాంత్, విజయ్, కేతేశ్వర్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని గ్రామాన్ని స్వచ్ఛతగా తీర్చిదిద్దాలని సర్పంచ్ మోటే ధర్మారావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి, అంగన్‌వాడీ టీచర్లు బత్తిని అనిత, మోటే రజిత, బత్తిని లావణ్య, సీఏలు వనజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లిలో..



రేగొండలో..



మొగుళ్లపల్లి: పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

మండలంలోని ఇస్సిపేట గ్రామంలో ఎస్‌బీఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు హిమాన్షుసాహు, వినయ్‌కుమార్, బుర్రసాగర్, ఓదెలు, శివ గణేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన



రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న యువకులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో ఆదివారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నిమ్స్ అస్పత్రి జీవన్దాన్ సంస్థ ప్రతినిధులు అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ పీఆర్‌ఓ మహిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణలో సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వందల మందికి అవయవ మార్పిడి చేయటం జరిగిందని అన్నారు. అవయవదానం చేసే వారులేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం యువతి యువకుల నుంచి అవయవదానం రిజిస్ట్రేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్ మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సెన్, న్యాయవాది చిడెం రవికుమార్, కొప్పుల వినోద్, విజయ్, రాజేష్, జయరామ్, చిడెం ముత్తయ్య, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

సరుకుల పంపిణీ

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి భిక్షపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి బియ్యం, వంట సరుకులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సునార్కని వెంకటయ్య, కావిరి బక్కయ్య, జాడి మల్లయ్య, కావిరి సమ్మయ్య, రాంబాబు ఉన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట

భూపాలపల్లి రూరల్: ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జంగేడు ముదిరాజ్ మత్స్య సొసైటీ చైర్మన్ తూటి దేవేందర్ అన్నారు. జంగేడు, వేశాలపల్లిల మత్స్యకార సొసైటీల చైర్మన్లు తూటి దేవేందర్, పర్శవేని సాంబయ్య ఆదివారం మునిసిపల్ పరిధిలోని జంగేడు, వేశాలపల్లిల మత్స్య సొసైటీల పరిధిలోగల పలు కుంటల్లో, చెరువుల్లో ప్రభుత్వం అందించిన దాదాపు 2 లక్షల 20 వేల చేప పిల్లలను పోశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలోనే ముదిరాజ్‌లు అభివృద్ధి సాధించామన్నారు. ప్రతీ ఏటా ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తూ తన కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి జోరు వెంకటేశ్వర్లు, నాయకులు ఈర్ల రాజ్ కుమార్, పర్షవేణి మొగిలి, చిగురు దేవేందర్, కొంతం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న మత్స్యకారులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 4న హైదరాబాద్‌లో నిర్వహించే ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరుతూ.. ఆ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సమితి నాయకులు గడ్డం తిరుపతి, గడ్డం లక్ష్మణ్, దామోదర్, బుడిగజంగాల నాయకులు తూర్పటి రవి, చిలుక శేఖర్, సారయ్య, మోటం శ్రీనివాస్, రాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందిస్తున్న పాపిరెడ్డి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రానికి చెందిన గజ్జల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, ఎంపీటీసీ మైస సుమలతభిక్షపతి, నాయకులు శంకర్, గుంటోజు కిషన్, మైస సంజీవ్, గజ్జల రామకృష్ణ, సుమన్, సురేష్, సదయ్య, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

చిట్యాల: హైదరాబాద్‌లో ఈ నెల 6, 7, 8న తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫొటో టెక్ సంస్థ నిర్వహిస్తున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫొటో, వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడు చింతల రమేష్ కోరారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫొటో గ్రఫీ రంగంలో మారుతున్న నూతన టెక్నాలాజీని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ట్రేడ్ ఎక్స్‌పో దోహదపడుతాయని తెలిపారు. కావున హైదరాబాద్ లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఫొటో గ్రాఫర్స్ మాచర్ల సంజీవ్, బండి రాజు, మేరుగు మహేందర్, కట్కూరి రమేష్, గుర్రం తిరుపతి, అరెపల్లి లక్ష్మన్, రాజేందర్, నరేష్, కిరణ్, రాజు, సునీల్, మురళి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రమేశ్, తదితరులు

కొనసాగుతున్న ఆశవర్కర్ల సమ్మె

ఏటూరునాగారం: మండల కేంద్రంలో ఆశవర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడవ రోజుకు చేరుకుంది. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశల సంఘం నాయకురాలు బొగ్గం సరిత మాట్లాడుతూ.. ఆశలకు ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్‌ను నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, కాసింబీ, రాణి, లావణ్య, సుమలత, మాధవి, సునీత, వనజ, భవాని, సీఐటీయూ నాయకుడు దావూద్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె వీడొద్దు

వాజేడు: సమస్యలకు పరిష్కారం లభించే వరకూ సమ్మెను వీడవద్దని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గ్యానంవాసు అన్నారు. మండల కేంద్రంలో ఆశకార్యకర్తలు చేస్తున్న సమ్మెకు ఆదివారం సీపీఎం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ.. గ్రామాలలో వైద్య సౌకర్యాలు కల్పించడంలో ఆశవర్కర్లు కీలక భూమిక పోషించినట్లు తెలిపారు. ఆశకార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. మండల కార్యదర్శి రఘుపతి, దేవయ్య, దామోదర్, కృష్ణ బాబు, సామ్య, చంటి, విజయ శాంతి, లలిత, జయరాం, ఆదినారాయణ, హైమ ఉన్నారు.



ఏటూరునాగారం: కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశకార్యకర్తలు

సన్మానం

ఏటూరునాగారం: ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో వృద్ధులను రెవెన్యూ అధికారులు, బీఎల్‌ఓలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్ మాట్లాడుతూ.. కుటుంబంలో వృద్ధులు ఉంటే వారి కుటుంబం కళకళలాడుతుందన్నారు. కుటుంబానికి తల్లిదండ్రులు వృద్ధులైనప్పటికీ అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, బీఎల్‌ఓలు సరోజ, భవాని, లలిత, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో రోగులకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖలో ఐటీఐ ఏటీఓగా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐటీఐ ఏటీఓ ముబిన్, వైద్యుడు రాకేష్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది లక్ష్మణ్, రాము, రాకేష్, నవీన్, రంజిత్, రమేష్ పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి

టేకుమట్ల: కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వెలిశాల ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పౌరహక్కులపై సర్పంచ్ చింతలపెల్లి విజయాస్వామిరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అంటరానితనాన్ని రూపు మాపాలని, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలను అంటరాని వారిగా గుర్తిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ అఫ్జల్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి రూరల్: మండలంలోని గుర్రంపేటలో కాంగ్రెస్ గ్రామ, అనుబంధ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నట్లు ఆ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్ తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జీడి రాజు, ఉపాధ్యక్షుడిగా కొర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా తాళ్లపల్లి భానుచందర్, ఉపాధ్యక్షుడిగా నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శిగా రామును నియమించినట్లు పేర్కొన్నారు. అలాగే బీసీ సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా చిరంజీవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అరవింద్, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా సమ్మయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఉస్మాన్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బక్కపల్లి సర్పంచ్ సుమన్, సీనియర్ నాయకులు సూరనాయక్, రాపర్తి రాజమౌళి, రామచందర్, దూడపాక శ్రీను, నరేష్, రమేష్, రంగన్న, పున్నం, రమేష్, శరత్ ,చిర్ర సురేష్ సమ్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులతో పార్టీ జిల్లా నాయకులు

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

మంగపేట: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై గోదావరి రవికుమార్ అన్నారు. మండలంలోని రాజుపేటలో షాపుల యజమానులు, ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వలన నేరాలు, చోరీలకు పాల్పడే వారిని పట్టుకోవడం, సంఘటనలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. సీసీ కెమెరాలతో కొంత కాలంగా మండల పరిధిలో పలు దొంగతనాలు, నేరాలను చేధించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ప్రతీ గ్రామంలో తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందరూ గ్రామస్తులు, వ్యాపారులు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.



రాజుపేటలో మాట్లాడుతున్న ఎస్సై రవికుమార్

వాహన తనిఖీ

మండలంలోని కమలాపురంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై ఎస్సై గోదావరి రవికుమార్ ఆదివారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతీ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దన్నారు.

రానున్న రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

కన్నాయిగూడెం: రానున్న రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌దే అధికారమని ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మండల అధ్యక్షుడు అప్సర్ పాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క ఆదివారం మండలంలో పర్యటించారు. ఏటూరు నుంచి బైక్ ర్యాలీగా బుట్టాయిగూడెం, ముప్పనపల్లి మీదుగా మండల కేంద్రం చేరుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధిక మెజారిటీ వచ్చే విధంగా దీవించాలన్నారు. ఎన్నికలు రాగానే కొత్త వ్యక్తులు వచ్చి మాయమాటలు చెప్పితే నమ్మొద్దన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మన సమస్యలు తీరుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న ఆశ కార్యకర్తల వద్దకు వెళ్లి వారికి మద్దతు ప్రకటించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: సాయం అందజేస్తున్న సీతక్క



వెంకటాపురం(కె): గేదెకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

ఎస్ఎస్‌తాడ్వాయి: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెకు సీతక్క సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26 లు చెల్లించాలన్నారు. కాగా, అంగన్‌వాడీ కార్యకర్తలకు సీతక్క సాయం అందజేశారు.

గేదెకు వినతిపత్రం అందించి నిరసన

వెంకటాపురం(కె): అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారం 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు గేదెకు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిత స్వప్న, నాగలక్ష్మి, మాధవి, రజిని, అనిత, సరిత, మీనాకుమారి, అరుణ కుమారి, దేవమ్మ, సీత ఉన్నారు.

మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు

మహదేవపూర్: మండల కేంద్రంలో ఆదివారం మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు నిర్వహించారు. మదీన మసీద్ నుంచి ప్రధాన రాహదారుల గుండా శాంతి ర్యాలి నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు ప్రవక్త సందేశాలను గీతాలను ఆలాపిస్తు ర్యాలీ కొనసాగించారు. ముస్లిం మత పెద్దలతో పాటు జెడ్పీటీసీ అరుణ, ఎంపీపీ రాణిబాయి, మాజీ సర్పంచ్ కోట రాజబాపు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో ముస్లింలు, ప్రజాప్రతినిధులు